అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 08 డిసెంబర్ 2022 పేజీలు : 04

బిసిలపై ప్రేమ ఉంటే.. సహకార డెయిరీకి మీ వదిన పేరెందుకు పెట్టారు

- 32వేలదొంగ ఓట్లు చేర్చినందుకే గతంలో నువ్ గెలిచావ్
- ఎమ్మెల్యే అయ్యాక నియోజకవర్గానికి ఏం చేశావ్
- పేరూరుకు నీరంటూ కాల్వ పేరుతో 70 లక్షలు స్వాహా చేశారు
- ఇదేం ఖర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు

ఇంటింటికీ తిరిగి ఇదేంఖర్మ మన రాష్ట్రానికి వాల్‌పోస్టర్లను అందజేస్తున్న మాజీ మంత్రి పరిటాలసునీత , రచ్చబండ కార్యక్రమంలోమాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి మాట్లాడితే బిసిలకు అది చేశాం.. ఇది చేశాం అంటున్నారు.. బిసిలపై అంత ప్రేమ ఉంటే మహిళలతో డబ్బులు తీసుకుని నిర్మిస్తున్న సహకార డెయిరీకి మీ వదిన పేరెందుకు పెట్టావని ప్రశ్నించారు. నీకు నిజంగా బిసిలపై ప్రేమ ఉండి ఉంటే.. తోపుదుర్తి పేరు పెట్టే వారు కాదిన విమర్శించారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం పేరూరు పంచాయితీలో దుబ్బార్లపల్లి గ్రామంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలబ్ది గురించి తెలుసుకున్నారు. ముందుగా గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ర్యాలీగా ఇంటింటికీ వెళ్లిప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా నీటి సమస్య, మహిళలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ధరల పెరుగుదల వంటి వాటి మీద ఆరా తీశారు. ప్రతి ఇంటి వద్ద ఇదేం ఖర్మ పోస్టర్‌ను అతికించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. 2019 ఎన్నికల తరువాత చాలా మంది టీడీపీ నేతలు బయటకు రాలేదన్నారు. బహుజశా ఓడిపోయామన్న బాధతో వారు ఇలా చేసి ఉంటారని, అయితే ఇప్పుడు ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం వచ్చిందని.. పాత విషయాలు మరిచిపోయి మళ్లీజనంలోకి రావాలని సూచించారు. అయితే గత ఎన్నికల్లో తాము ప్రజు ఓటు వేయకపోవడం వల్ల ఓడిపోలేదని, ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సుమారు 32వేలోట్లు నకిలీవి చేర్చడం వల్ల ఓటమి ఎదురైందన్నారు. అయితే తాము ఓటమిచెందినా ప్రజల మధ్య ఉంటున్నట్లు తెలిపారు. పేరూరు డ్యాంకునీరు తెప్పిస్తామని కాలవ తవ్వకాల్లో 70 లక్షలు కాజేశారని ఆరోపించారు. గతంలో జీడిపల్లి రిజర్వాయర్ ్నఉంచి పేరూరు డ్యామ్‌కు కాలవ తవ్వకంతోపాటు రిజర్వాయర్ల నిర్మాణానికి పనులు ప్రారంభించామని, కానీ అధికారం కోల్పోవడం వలన అది సాధ్యం కాలేదన్నారు. ఇప్పుడు మూడు రిజర్వాయర్ల కోసం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు కానీ, ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. కనీసం భూములిచ్చిన రైతులకు వాటిని వెనక్కు ఇవ్వడం లేదన్నారు. సరైన వ్యక్తి ఎమ్మెల్యేగా లేకపోవడం వలన మనకు సమస్యలు వస్తేకనీసం సచివాలయంకు వెళ్లి అధికారులకు చెప్పే పరిస్థితి కూడా లేదని విమర్శించారు. ప్రజలు అన్ని గుర్తించి, చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు.

నాడు టీడీపీ నేతలు అభివృద్ధిని విస్మరిస్తే.. నేడు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం

- నారాయణ పురం పంచాయితీని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ఐదేళ్ల టీడీపీ పాలనలో అభివృద్ధిని నాటి పాలకులు పూర్తిగా విస్మరిస్తే నేడు మూడున్నరేళ్ల పాలనలో అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేపడుతున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయితీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే నిర్వహించారు. స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా నాడు దివంగతనేత వైఎస్ఆర్ హయాంలో పేదలకు సొంతింటి కళను సాకారం చేయాలన్న సంకల్పంతో నారాయణ పురంపంచాయితీ పరిధిలో ఇందిరమ్మ కాలనీని ఏర్పాటు చేశారన్నారు. అయితే మహా నేత వైఎస్ఆర్ మరణానంతరం ఇందిరమ్మ కాలనీ అభివృద్ధిని పాలకులు పూర్తిగా విస్మరించారన్నారు. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. అంతేకాకుండా స్థానికంగా 900 కుటుంబాలు ఉన్నందున వారి రాకపోకలకు చెక్‌డ్యాం ఇబ్బందిగా మారినందున బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గడపగడపలో స్థానికులు తీసుకొస్తున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకై రూ.20 లక్షల నిధులను ముఖ్యమంత్రి మంజూరు చేస్తున్నారని, ఆ నిధులతో స్థానికులు తీసుకొచ్చిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని భరసాకల్పించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, మల్లెలవేణుగోపాల్, డి.మధన్ మోహన్‌రెడ్డి, ఎంపిటిసి నాగేంద్ర, శ్వేతతోపాటు పలువురు సీనియర్‌నేతలు పాల్గొన్నారు.

లబ్దిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

వైభవంగా గంగామాత ఉత్సవ విగ్రహ ఊరేగింపు

- గంగామాత అమ్మవారిని దర్శించుకున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

పెరుమాళ్ల జీవానందరెడ్డికి స్వాగతం పలుకుతున్న ఆలయ కమిటీ సభ్యులు, అమ్మవారికి పూజలు చేపడుతున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి.

పామిడి, డిసెంబర్ 07 ప్రభాతవార్త

స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సర దక్షణాయణం హేమంత రుతువు మార్గశిర మాసాన్ని పురస్కరించుకుని బెస్తవీధిలో వెలసిన గంగామాత అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని బుధవారం సాయంత్రం పట్టణ పురవీధుల్లో అత్యంత వైభవంగా ఊరేంచారు. అంతకుముందు గంగమాత దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకములతో పూజా కార్యక్రమాలను చేపట్టారు. టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు మేళతాళాల మధ్య పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలుకగా ఆయన గంగామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తుల కోరికలను తీర్చే కొంగుబంగారం గంగామాత అమ్మవారంటూ బెస్త సేవా సంఘం వారంతా పురవీధుల్లో గంగామాత ఉత్సవ విగ్రహాన్ని డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించగా దారి పొడవున భక్తులు పూజలను చేపడుతూ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులతో గంగామాత అమ్మవారి దేవాలయం కిటకిటలాడింది. బెస్త కులస్థులు, భక్తాదులు పూజలను నిర్వహిస్తూ అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

జన్మలో చంద్రబాబును బిసిలు నమ్మరు

- బిసిలకు పెద్ద పీట వేసింది జగనన్నే - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, డిసెంబర్ 7 ప్రభాతవార్త

బిసిలకు మొదటి నుంచి పెద్ద పీట వేసింది, రాజకీయాల్లో అవకాశాలు ఇచ్చింది ఒక్క జగనన్న మాత్రమేనని ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బండమీద పల్లి, చక్రాయుపేట గ్రామాల్లో 60వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు బిసలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని, ఇక జన్మలో చంద్రబాబును బిసిలు నమ్మరని కుండ బద్దలకొట్టినట్లు తెలిపారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు టిడిపి అధ్యక్షుడిగా అచ్చంనాయుడును పెట్టి కథ నడిపిస్తున్నారని ఇలాగే ఐదేళ్లు బిసిలతో ఊడిగం చేయించుకుని తర్వాత తాను పీటం ఎక్కుతాడని, ఇదే అతని రాజనీతి అని విమర్శించారు. ఇంత మంది బిసి ప్రజా ప్రతినిధులతో బిసి సభ ఏర్పాటు చేయడం ఎవరి వల్ల కాదని ఆమె పేర్కొన్నారు. పొద్దున్నే లేస్తే పచ్చ మీడియాలో ఉత్తుత్తి బిసి భజనే తప్పా వారికి చేసిందేమీ లేదని ఆమె తెలిపారు. మూసుకుపోయిన దుష్ట చతుష్టయం కళ్లు తెరిచేలా జయహో బిసి సభను విజయవంతం చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు చెబుతున్నారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జగనన్న సంక్షేమ పథకాలతో లబ్ది 5,65,141 రూపాయలు పూజారి వసంత ఇంటికి వెళ్లి వచ్చిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా లబ్దిదారు పజారి వసంత మాట్లాడుతూ.. జగనన్న సంక్షేమ పథకాలకారణంగా మా కుటుంబానికి ఎంతో మేలు కలిగిందన్నారు. ఇలాగే మంచి కార్యక్రమాలు చేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోసింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, జడ్పిటిసి కంచిరెడ్డిసుధ, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఏఓచిన్నమ్మ, వెలుగు ఏపిఎం నారాయణస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, ఈఓఆర్డి శివనారాయణరెడ్డి, ఉపాధి హామీ ఏపిఓ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు బండమీదపల్లి నరసింహారెడ్డి, నారాయణరెడ్డి, ఆదిరెడ్డి, శివపురం తిరుపతయ్య, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గెలుపే లక్ష్యంగా పని చేయండి

- పార్టీ ద్రోహుల పట్ల కఠినంగా వ్యవహరించాలి- వన్‌టువన్‌లో పల్లెకు దిశానిర్దేశం చేసిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న మాజీ మంత్రి పల్లె

వన్‌టువన్ కార్యక్రమంలో భాగంగా పల్లెతో చర్చిస్తున్న నారా చంద్ర బాబు నాయుడు

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి:

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని, పుట్టపర్తి గడ్డపై తెదేపా జెండాను రెపరెపలాడించడానికి సమాయత్తం కావాలని ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా ఇన్‌చార్జ్‌లతో వన్‌టువన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయవాడలోని చంద్రబాబు నివాసంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను పల్లె రఘునాథ్ రెడ్డి అంశాల వారీగా చర్చించినట్లు తెలియజేశారు. ముఖ్యంగా వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం తీసుకుంటున్న చర్యలు, సభ్యత్వ నమోదు, ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపునకు తీసుకుంటున్న నిర్ణయాలను, ప్రస్తుతం జరుగుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సంబంధించిన అంశాలను వివరించడంజరిగిందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో సమర్థవంతంగా చేపట్టిన బాదుడే బాదుడు, గౌరవ సభలు, నిరసన దీక్షలపై చంద్రబాబుకు వివరించడం జరిగిందన్నారు. తాను ప్రజలకు అందిస్తున్న ఆర్థిక సహాయాలపై ప్రశంసించడం జరిగిందని, "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని దిశానిర్దేశం చేశారన్నారు. రానున్న ఎన్నికల సమయంలో ఎంతో కీలకం కనుక, అన్నింటిని తట్టుకునేలా కార్యకర్తలను సంసిద్ధులను చేయాలని చంద్రబాబు సూచించినట్లు తెలిపారు. ప్రజల్లోకి మరింతగా చొచ్చుకెళ్ళి వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని తెలిపారన్నారు. ముఖ్యంగా పార్టీలో పని చేసే వారికే పెద్దపీట వేస్తామని ఖరాఖండీ నియోజకవర్గ నాయకులకు సమాచారం ఇవ్వాలని చంద్రబాబు మాజీ మంత్రికి సూచించడం జరిగిందాన్నరు. పార్టీ విషయంలో మెత్తాగా ఉండవద్దని, మరింత కఠినంగా వ్యవహరించాలని, పుట్పటర్తి నియోజకవర్గం టిడిపికి కంచుకోలాగ ఉందని, దానిని వచ్చే ఎన్నికల్లో చేతల్లో చూపించాలని, ఎన్నికల సమరం ఉందనే విధంగా గ్రామాల్లో ప్రజల సమస్యలపై దృష్టి సారించాని పోరాటం చేయాలని తనకు సూచించడం జరిగిందన్నారు.

సకాలంలో నిర్మాణం పూర్తి కావాలి...జిల్లా కలెక్టర్

సచివాలయ నిర్మాణంను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి , కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న ఎంపీటీసీ గంగాధర

డి.హిరేహాళ్ డిసెంబరు 7 ప్రభాతవార్త

సచివాలయ నూతన భన నిర్మాణం సకాలంలో పూర్తిచేసి ప్రజా పాలనకు సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీఓ, భాస్కర్‌బాబు, మండల ఇంజనీర్ లక్ష్మి నారాయణలను జిల్లాకలెక్టర్ నాగలక్ష్మిఆదేశించారు. బుధవారం రాయదుర్గం నియోజకవర్గం పర్యటనలో బాగంగా డిహిరేహాళ్ మండలం మురడి గ్రామాన్ని సందర్శించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయం నూతన భవనాన్ని సందర్శి పనులను నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం వర్మీ కంపోస్టు తయారి యూనిట్‌ను తనిఖీచేసి సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మురడి ఎంపీటీసీ గంగాధర జిల్లా కలెక్టరును కలిసి తమ సచివాలయ పరిధిలో అధిక సంఖ్యలో అన్నదాతలకు గత సంవత్సరం ఖరీఫ్ పంటనష్ట పరిహారం సొమ్ము అందలేదని వినతి పత్రం ఇచ్చారు. కలెక్టర్ స్పందిస్తు పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా చూ స్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దారు బాలసుబ్రమ ణ్యప్ర సాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పిఎం స్వానిధి రుణలబ్ధిదారుల కుటుంబాలకు కేంద్ర పథకాలు వర్తింపజేయండి

- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 07, ప్రభాతవార్త

పిఎం స్వానిధి క్రింద రుణాలు పొందిన లబ్ధిదారులైన వీధి వ్యాపారుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వర్తింపజేసేలా కృషి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పిఎం స్వానిధి పథకాలను వర్తింపజేసే అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లలో పిఎం స్వానిధి క్రింద మొదటి విడతలో 12,364 మంది వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున 12.36 కోట్ల రూపాయలు రుణాలు అందజేయగా, రెండవ విడతలో ఒక్కొక్కరికి రూ.20 వేల రూపాయల చొప్పున 2,596 మందికిలో 1695 మందికి రూ.3.39 కోట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ రుణాలు పొందిన లబ్దిదారులకు పిఎం జన్‌ధన్ యోజన, పిఎం జీవన్‌జ్యోతి బీమా యోజన, పిఎం సురక్ష బీమా యోజన, పిఎం శ్యామ్ యోగిమాన్‌ధన్ యోజన, జననీ సురక్ష యోజన, మాతృవందన యోజన తదితర పథకాలక్రింద లబ్ధిచేకూర్చేలా వీధి వ్యాపారులకు కుటుంబాలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు సంబంధించి మున్సిపాలిటీల్లో సర్వే చేపట్టి, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ విషయమై ప్రతి నెలా సమావేశాలు నిర్వహించాలని, ఇందుకు సంబంధించి జిల్లాలోని మున్సిపాలిటీల వారిగా వీధి వ్యాపారుల కుటుంబ సభ్యులను సర్వేచేసేందుకు ఈ నెల 13వ తేదిలోపు కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో మెప్మా పిడి విజయలక్ష్మి, లేబర్ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సూర్యనారాయణ, డిఎంహెచ్ఓ కృష్ణారెడ్డి, జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శివరామప్రసాద్, లీడ్ బ్యాంక్ అధికారి కిరణ్ కుమార్, మెప్మా టిఎంసి రమాదేవి, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీసీల ఆత్మాభిమాన్ని దెబ్బతిస్తున్నారు

ఇదేం ఖర్మ మన బిసిలకు కార్యక్రమంలో టిడిపి పాలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

వైసీపీ అగ్రవర్ణ దురహంకారులు రాష్ట్రంలో అడుగడుగునా బీసీల ఆత్మాభిమాన్ని దెబ్బతిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. రాయదుర్గం నియోజకవర్గం గుమ్మఘట్ట మండలం భూపసముద్రం గ్రామంలో బుధవారం టిడిపిఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రాని అనే బీసీలకు కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బీసిల సంక్షేమం కోసమని ఆర్భాటంగా ప్రకటించిన 56 కార్పొరేషన్ల పాలక వర్గాల ప్రతినిధులు తొలి సమావేశంలో అప్పట్లో సకల శాఖల అనాధికార మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిందన్నారు. అలాగే బిసి మంత్రుల, గతంలో చేసిన బస్సు యాత్ర ముగింపు సభకు అనంతపురంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నీతానై వ్యవహరించారన్నారు. తాజాగా విజయవాడలో జయహో బీసి పేరిట ఆ పార్టీ నిర్వహించిన సభ సైతం విజయసాయిరెడ్డి కనుసన్నల్లో జరగడం వైసీపీ అసలు రూపాన్ని బట్ట బయలు చేస్తోందన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల్ క్రిష్ణతో గతంలో ఓ నిం డు సభలో వైవి సుబ్బారెడ్డి తన కాళ్లు పట్టించుకోవడం ద్వారా వైసీపీలో బీసీల స్థానమేమిటో తేట తెల్లం చేశార న్నారు. జగన్‌రెడ్డి సారథ్యంలో సదరు నలుగురు రెడ్లు వెనుకబడిన వర్గాల వెన్ను విరుస్తున్నారని విరుచుకుపడ్డారు. వైసీపీలో ఏ ఒక్క బీసీ నాయ కులు నేరుగా ముఖ్యమంత్రిని కలిసే పరిస్థితి లేదన్నారు. టీడీపీ బీసీనేతలను రాజకీయంగా ఆర్థికంగా అణచివేయడం, సొంతపార్టీలో ప్రభు త్వంలో జరుగుతున్న దారుణ వివక్ష అన్యాయాల పై అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు నోరు మెదపక పోవడం వారి బానిసత్వాన్ని చాటుతోందన్నారు. ఎన్నో ఆశలతో గత ఎన్నికల్లో ఓట్లేసిన బీసీలంతా ఇప్పుడు ప్రతి క్షణం కుమిలి పోతున్నారన్నారు. వైసీపీలో పేరుకే బీసీలకు పదవులని, పెత్తనమంతా నలుగురు దుష్టరెడ్ల చతుష్టయానిదేన్నారు. ఈ రాష్ట్రంలో మళ్లీ బీసీల పాలన చూడాలంటే చంద్రబాబు ముఖ్యమం త్రి కావాలని అందు కోసం ప్రతి బీసీ లు శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కనీ వనర్ గిరిమల్లప్ప, భూపసముద్రం మాజీ సర్పంచ్ గోవిందప్ప, వన్నూరస్వామి, నవీన్, ఆర్. రమేష్, లోకేష్, క్లస్టర ఇంచార్జ్ కాలవ సనన్న, కేపి దొడ్డి నాగరాజు, రంగస్వామి, సర్పంచ్ నాగరాజు, తిపేర్పురుద్ర, సత్య నారాయణ, గంగాధర్, కేపి కుంట రాము, జుంజురాంపల్లి స్వామి, పులకుంట తిప్పేస్వామి, వెంకటేసులు, బిటిపి మూర్తి, కోనాపురం మల్లారెడ్డి, బజోబ తెలుగు యువత రమేష్, మారేంపల్లి రామాంజినేయులు, కుషల్ పాల్గొన్నారు.

పేదలకు పట్టెడు అన్నం పెట్టని వైసీపీ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలి

- మాజీ ఎమ్మెల్యే ఉన్నం

అన్నదానం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త : పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ గోళ్ల వెంకటేషుల ఆధ్వర్యంలో స్లోగాన్లతో విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి మాట్లాడుతూ.. మా ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబునాయుడు పేదలకు పట్టెడు అన్నం పెట్టాలని లక్ష్యంతో ఆనాడు అన్న క్యాంటీన్లు ప్రారంభించారన్నారు. దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వం వచ్చాక పేదలకు పట్టెడు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను మూసివేశారన్నారు. నేటికి 194వ రోజు ఇకనైనా రాష్ట్రప్రభుత్వం మేల్కొని మూతబడిన అన్న క్యాంటీన్లను తెరవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ మార్కెట్‌యార్డు చైర్మన్‌పాపంపల్లి రామాంజినేయులు, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మల్లిపల్లి నారాయణస్వామి, నారాయణపురం మాజీ ఎంపిటిసి హనుమంతప్ప, పాపంపల్లి గడ్డం రామాంజినేయులు, మంజునాథరెడ్డి, యనకల్లు బలరాం తదితరులు పాల్గొన్నారు.

తల్లి, తండ్రులను కోల్పోయిన చిన్నారులకు చేయూత

- ప్రవాసాంధ్రుల సహకారంతో ఒక్కొక్క చిన్నారికి రూ.3 లక్షల చొప్పున రూ.6లక్షలు అందజేత

చెక్కును అందజేస్తున్న దృశ్యం

శెట్టూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త : మండలంలోని బసంపల్లి గ్రామానికి చెందిన పాలబండ్ల మధుసూధన్ చౌదరి, పద్మక్కలు అనారోగ్యంతో మృతి చెందడంతో కుమార్తెలు అనాధలుగామారారు. చిన్నారులు ప్రస్తుతం వారి పెద్దన్న శ్యామ్ సుందర్ చౌదరి సంరక్షణలో ఉండగా విషయం తెలుసుకున్న ప్రవాసాంధ్రులు సహకారంతో పురుషోత్తం చౌదరి ఆధ్వర్యంలో చిన్నారులు పాలబండ్ల అశ్విని, లక్ష్మిలకు ఒక్కొక్కరికి రూ.3 లక్షల చొప్పున రూ.6లక్షలు అందజేశారు. అలాగే చిన్నారులకు రూ.10వేల విలువ చేసే దుస్తులు అందజేశారు. భవిష్యత్తులో ఏమి అవసరమైనా నన్ను సంప్రదించండి. అందజేసిన వారిలో జ్ఞాన భారతి విద్యా సంస్థల అధినేత రమేష్‌బాబు, కొండయ్య, అచ్చంపల్లి రమేష్; కొల్లి వెంకటేష్‌చౌదరి, వెంకట్ (అమెరికా), కమ్మ సంఘం నాయకులు ఉన్నారు.

ఉపాదిహామి పనులలో కూలీల శాతం పెంచండి ఎంపిడీఓ వెంకట్‌నాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

బ్రహ్మసముద్రం డిశంబర్ 07 ప్రభాతవార్త, : ఉపాధిహామి పనులలో కూలీల శాతం పెంచాలని ఎంపిడీఓ వెంకట్ నాయుడు అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రతి భుధవారం నిర్వహించే ఉపాధిహామీపై సమీక్ష సమావేశంలో ఎంపిడీఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కూలీల శాతం మండల టార్గెట్‌ను అందుకోలేదన్న ఉన్నతాదికారుల అదేశాలను తప్పక ప్రతి ఒక్కరూ దృష్టిసారించి కూలీలను పెంచాలని అన్నారు.ప్రతిరోజు కూలీలకు రోజువారి కూలీ వచ్చేలా కొలతలు ఇవ్వాలని సూచించారు.అనంతరం ఏపిఓ అప్పస్వామి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమతమ టార్గెట్‌లను పూర్తిచేయకపోతే చర్యలు తప్పవని తెలిపారు.మండలకేంద్రంలోని సచివాలయంను ఎంపిడీఓ వెంకట్‌నాయుడు తనికీచేశారు ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు ప్రతిఒక్కరూ 10 గంటలకే సచివాలయంకు చేరుకొని బయోమెట్రిక్ వేయాలని తెలిపారు

మధ్యాహ్న భోజనం పరిశీలించిన వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎల్.లోకేష్

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎల్.లోకేష్

బొమ్మనహాళ్, డిసెంబర్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని గోవిందవాడ గ్రామంలోగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని వైఎస్ఆర్ సిపి నాయకులు ఎల్. లోకేష్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డివిద్యార్థుల కోసం జగనన్న గోరుముద్ద పథకాన్ని ప్రవేశ పెట్టి విద్యార్థులకు ప్రత్యేక మెనూ ఏర్పాటు చేసి మంచి పోషకాహారాన్ని అందిస్తున్నారని వారు హర్షవ్యక్తం చేశారు. మంచి ఆహారం తోపాటు దుస్తులు,బూట్లు, నాణ్యతపుస్తకాలు ఉచితంగామంజూరు చేస్తున్నా రని నేటి బాలురే రేపటి పౌరులుగా ఎదగాలని దేశానికి వెన్నముఖగా నిలవాలని వారి ఆశీస్సులు పిల్లలకు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ప్రతి రోజు ప్రభుత్వం అందిస్తున్న మెనూను సక్రమంగా అమలు చేస్తే విద్యార్థులకు ఎలాంటి రోగాలు రావని ఆరోగ్యంగా ఉంటారని వారు అన్నారు. విద్యార్థులకు మేనమామగా అన్ని అందిస్తున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఇలాంటి పథకం ఏ రా ష్ట్రంలో కూడా లేదని ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని వారు కొనియాడారు. నాణ్యత గల విద్య, మంచి భవనాలు, మంచి సౌకర్యం ఏరాష్ట్రం అందించడం లేదని, ఆంధ్ర రాష్ట్రాన్ని చూసి పలువురు కొనియాడుతున్నట్లు వారు అన్నారు. ఆహారం, విద్య అందించే బాధ్యత గ్రామస్తులపై ఉంటుందని ప్రతి రోజు గ్రామస్తులు పాఠశాలలను పర్యవేక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ అధ్యక్షులు గురులింగ, వన్నూరుస్వామి, రాజశేఖర్, తిప్పేస్వామి, నరసింహులు, ఓబులేసు, వన్నూరుస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాలకు 50వేలు వితరణ

బెలుగుప్ప, డిసెంబర్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలో గంగవరం గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వపు విద్యార్థులు 1985-86 బ్యాచ్‌కుచెందిన విద్యార్థులు ఇన్‌చార్జ్ హెచ్ఎం నారాయణస్వామికి రూ.50వేలు వితరణ గావించారు. ఆ పాఠశాలకు ఇంకా సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని పూర్వపు విద్యార్థులు ఉపాధ్యాయుల బృందానికి, విద్యార్థులకు తెలిపారు.

జీడిపల్లి రిజర్వాయర్ ఊట నీటిని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న జెసి కేతన్‌గార్గ్

బెలుగుప్ప, డిసెంబర్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో బుధవారం రోజు రిజర్వాయర్‌లోని ఊట నీటిని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. జీడిపల్లిలో గ్రామస్తులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ప్రతి ఒక్కరికీ పీడిఎఫ్‌తోపాటు 20 లక్షలు ప్రభుత్వం అందజేస్తుందని, ఈ రిజర్వాయర్ నుంచి ఊటనీరు ఇళ్లలోకి, పంట పొలాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు పునరావాస కల్పించాలని ఆ గ్రామస్తులు అధికారులను మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్‌ప్రశాంత్‌కుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధామణి, తహశీల్దారు ఈశ్వరయ్యశెట్టి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగేష్‌బాబు, రిజర్వాయర్ ఎస్ఈ దేశానాయక్, డిప్యూటీ సూపరింటెండెంట్ భూపతిరెడ్డి, గ్రామ విఆర్ఓలు, విఆర్ఏలు పాల్గొన్నారు.

344వ వన్నూరుస్వామి ఉరుసు

దర్గాలో కొలువైన వన్నూరుస్వామి

బొమ్మనహాళ్, డిసెంబర్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని దర్గా హొన్నూరు గ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన 344వ వన్నూరుస్వామి ఉరుసు మహోత్సవం డిసెంబర్ 10వ తేది నుంచి ప్రారంభం అవుతుం దని దర్గా ముతవల్లిలు సయ్యద్ మహ్మద్ కమాల్ బాషా, సయ్యద్ రహం తుల్లా హుస్సేనిలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. హిందూ, ముస్లింలు ఐక్యంగానిర్వహించుకునే పవిత్రమైన ఉరుసు మహోత్సవం 10వ తేది శనివారం గంధం, 11 ఆదివారం మొదటి దీపారాధన, 12వ తేది సోమవారం రెండో దీపారాధన, 13వ తేది మంగళవారం ఉరుసు (దేవుని సవారి) ఈ కార్యక్రమాలునిర్వహించడానికి జమాత్ తీర్మాణం చేసిందన్నారు. గత 344 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న ఉరుసును కర్ణాటక, ఆంధ్ర, మహారాష్ట్రం నుంచి భక్తులు భారీగా తరలి వస్తారని, వచ్చే భక్తులకు కళ్యాణ దుర్గం, రాయదుర్గం, ఉరవకొండ, కర్ణాటక, బళ్లారి ప్రభుత్వ బస్సులు డీపోల నుంచి ప్రత్యేకంగా నడప బడుతున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులు భారీగా హాజరై స్వామివారికిమొక్కులు తీర్చుకుంటారని, కోరిన కోరికలు తీర్చే స్వామికి భక్తులు వారి ఆశీస్సులకు పాత్రులు అవుతారని దర్గా పెద్దలు తెలిపారు. ఉరుసు సందర్భంగా దర్గాలో ఖవాలి ఏర్పాటు చేయబడు నని, ప్రత్యేక పాతేహాలు నిర్వహించబడునని, భక్తులు ఈ కార్యక్రామనికి భారీగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

కళ్యాణదుర్గంలో అంభేద్కర్ భవన నిర్మాణానికి 0.94 ఎకరాల భూమి కేటాయింపు

-అలినేషన్ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

PROCEEDINGS OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE, ANANTHAPURAMU

PRESENT: Ms. Nagalakshmi, S. I.A.S.,

అంభేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులు

కళ్యాణదుర్గం ప్రభాతవార్త : పట్టణంలో అంభేద్కర్ భవన నిర్మాణం కోసం సర్వేనెంబర్ : 111-2లో 0.94 ఎకరాలను సాంఘిక సంక్షేమశాఖకు కేటాయించేందుకు రెవెన్యూ అధికారులు పంపిన అలినేషన్ ప్రతిపాధనలను పరిశీలించిన ప్రభుత్వం భూమిని కేటాయిస్తున్నట్లు అర్.డిస్.నెం : 1618/ఇ3/2021 మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు. కళ్యాణదుర్గం ఎస్.సి రిజర్వుడు నియోజక వర్గంగా ఉన్నప్పటి నుండి దశాబ్దాలుగా పోరాటాలు చేసినా అచరణకు నోచుకోని సందర్భంలో స్థానిక దళిత సంఘాలు రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ ప్రయత్నంతో అంభేద్కర్ భవన నిర్మాణం కోసం 0.94 ఎకరాలను సాధించుకోవడం పట్ల దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎస్సి,ఎస్టి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నాగరాజు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా అయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అంభేద్కర్ భవన నిర్మాణం కోసం దళిత సంఘాలు చేసిన విజ్ఞప్తిని స్థానిక అర్‌డిఓ-తహసిల్దార్ రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అధికారులు పంపిన అలినేషన్ ప్రతిపాదనలు కార్యరూ పంలో తీసుకువచ్చేందుకు మంత్రి ఉషశ్రీచరణ్ ప్రత్యేక చొరవ తీసుకుని సహాయం చేసినట్లు పేర్కొన్నారు. అంభేద్కర్ భవనం కోసం కేటాయించిన 0.94ఎకరాల భూమిని డిప్యూటీ డైరెక్టర్, సోషియల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు, అనంతపురం పేరున ఫ్రీ అప్ కాస్ట్ ప్రాతిపదిన బదలీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మంజూరు చేయడం దళిత వర్గాల్లో అమితమైన అనందం, సంతోషం వ్యక్తం అవుతున్నాయని అభిప్రాయపడ్డారు.

వంటసామాగ్రి వితరణ



వంటపాత్ర అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, డిసెంబర్ 7 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షిలోని కస్తూరిబా పాఠశాలలో బుధవారం విద్యార్థుల సౌకర్యార్థం లేపాక్షి దేవాలయంలో గైడ్‌గా పనిచేస్తున్న రఘు, విశ్వనాథ్ కుమారుడు ప్రమోద్‌లు 12 వేల రూపాయల విలువ చేసే మిక్సి, పాత్రలను బుధవారం అంద చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

లేపాక్షి ఆలయంపై జి20 వెలుగులు

లేపాక్షి, డిసెంబర్ 7 ప్రభాతవార్త : ప్రపంచ ప్రఖ్యాతిగాం చిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వరవీరభద్ర స్వామి దేవాలయం ఫ్లడ్‌లైట్ల వెలుతురుతో బంగారు కాంతితో దేదీప్యమానంగా వెలుగొందుతోంది. భారతదేశం జి20 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తోంది. భారత ప్రధాని నరేంద్రమోడి కృషితో జి20 మహాసభలకు భారతదేశం అతిథ్యమిస్తోంది. ఇందులో భాగంగా భారతదేశంలోని పురాతన కట్టడాలు కూడా దేదీప్యమానంగా వుండాలన్న ఉద్దేశ్యంతో భారత ప్రధాని ఎంపిక చేసిన కొన్ని ఆలయాల్లో జి20 వెలుగులతో దేదీప్యమానంగా వెలుగొందుతున్నాయి. ఆ విధంగా ఎంపిక చేసిన ఆలయాల్లో లేపాక్షి వీరభద్రాలయం, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఏకశిల నంది వున్నాయి. జి20లో భాగంగా బుధవారం రాత్రి లేపాక్షి ఆలయం ఫ్లడ్‌లైట్ల వెలుతురులో బంగారు కాంతితో చూపరులను ఆకట్టుకున్నాయి.

"దుర్గం" మున్సిపల్ బిసి చైర్మన్‌ను సీట్లో కూర్చోకుండా చేయడమేనా జయహో బిసిలంటే..?

-బ్యాక్‌బోన్ కాస్ట్‌ను బ్యాక్‌వర్డ్ కాస్ట్‌గా మార్చింది వైఎస్ఆర్ ప్రభుత్వం కాదా..?-నిదులు లేని బిసి కార్పొరేషన్లకు చైర్మన్లను చేయడమేనా ప్రోత్సాహమంటే ..?-ఘాటుగా విమర్శించిన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి

బిసిల ప్రాధాన్యతపై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్న రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి

కళ్యాణదుర్గం- ప్రభాతవార్త : బిసిలకు పెద్దపీట వేసి రాజకీయంగా ప్రాధాన్యత ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటూ జయహో బిసిలంటూ సమావేశాలు నిర్వహించడం కాదని, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో వాల్మీకి వర్గానికి చెందిన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైనా అయన్ను చైర్మన్ సీట్లో కూర్చోనివ్వకుండా అడ్డుకోవడం అచరణలో బిసిలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహానికి నిదర్శమని తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి మండిపడ్డారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రమైన కంబదూరులో ప్రభుత్వం బిసి పట్ల అనుసరిస్తున్న తీరు, ప్రభుత్వ పాలనపై ప్రజాభిరపాయసేకరణ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా బిసిలకు అవకాశమిచ్చామని, స్వేచ్ఛాధికారం ఇవ్వడంతో కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో సాహసోపేతంగా రహదారుల విస్తీర్ణాన్ని చేపట్టి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దిన చరిత్ర ఉందన్నారు. అయితే ఇప్పటికీ వైకాపా మున్సిపల్ చైర్మన్ ఒంటరి వాడై ఎలాంటి ప్రాధాన్యత లేని చైర్మన్‌గా అభివృద్ధి చేయని దుస్థితిలో ఉండటం నిజం కాదా..? అంటూ ప్రశ్నించారు. బ్యాక్‌బోన్ కాస్ట్‌గా ఉండాల్సిన బిసిలను బ్యాక్‌వర్డ్ కాస్ట్‌గా మంత్రి ఉషశ్రీచరణ్ మార్చారని మండిపడ్డారు. జయహో బిసిలంటూ సమావేశాలు నిర్వహించి ఉకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలను మభ్యపెట్టం సరికాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు పెద్దపీట వేస్తున్నామని, గొప్పగా బిసిల కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, నిధులు-అధికారాలు ఇవ్వకుండా ఉత్సవ విగ్రహాలుగామార్చిన సంగతి నిజంకాదా..? అంటూ ప్రశ్నించారు. వాస్తవాలు గమనించకుండా తమ నాయకునిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని, బిసిలపక్షపాతి ఎవరో రానున్నఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారన్నారు. రాష్ట్రంలో పాలనంతా అప్పులపాలేనని, అరాచకపాలన ఇంకేంతో కాలం సాగదన్నారు.

అథితి అధ్యాపకుల జిల్లా అధ్యక్షుడు గంగాధర

అథితి అధ్యాపకుల జిల్లా అధ్యక్షుడిగా గంగాధర ఎంపిక

డి.హిరేహాళ్ డిసెంబరు 7 ప్రభాతవార్త : జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అథితి అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న అథితి అధ్యాపకులు బుధవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో డి.హిరేహాళ్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న అథితి అధ్యాపకుడు గంగాధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపిక అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో నా సాటి అథితి అధ్యాపకుల సమస్యలు పరిష్కారంకు కృషి చేస్తానని చెప్పారు. ఈ ఎన్నికల్లో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అథితి అధ్యాపకులు అందరికి నూతన అధ్యక్షుడు కృతజ్ఞతలు చెప్పారు. ఆయన వెంట అథితి అద్యాపకులు అశోక్, శివయ్య, పి.గంగరెడ్డి, శ్రీదేవి, వసంత, లక్ష్మి, జైసింహ, చిన్న హుసేన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల పాదయాత్రగా 300 మంది భక్తులు

స్వామివారి పల్లకి మోస్తూ పాదయాత్ర ప్రారంభిస్తున్న భక్తులు

హిందూపురం టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీఅభయాంజనేయస్వామి పాదయాత్ర భక్తబృందం ఆధ్వర్యంలో బుధవారం 300 మంది తిరుమలకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ముందుగా ఆలయంలో స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి పల్లకి మోస్తూ పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో అంబికా లక్ష్మినారాయణ, డిఇ రమేష్, రాయల్‌గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

పూజల్లో పాల్గొన్న శ్రీనివాసరెడ్డి

హిందూపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త : బెంగుళూరు రోడ్డులో వున్న శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి వైకాపా నాయకులు మోతుకపల్లి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం 10,116 రూపాయల విరాళాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ అన్నదాన కమిటీ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయంలో జరిగిన పూజల్లో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

విద్యుత్‌షాక్‌కు గురై వ్యక్తికి గాయాలు

పరిగి, డిసెంబర్ 7 ప్రభాతవార్త : మండలంలోని శ్రీరంగరాజులపల్లి గ్రామంలో విద్యుత్‌షాక్‌కు గురై నాగరాజు అనే భవననిర్మాణ కార్మికునికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామంలో భవన నిర్మాణం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కార్మికునికి విద్యుత్‌తీగలు తగిలి ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన బాధితున్ని చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం కార్మికుడు నాగరాజు కోలుకుంటున్నట్లు తెలిసింది.

శ్రీ నెట్టికంటుని హుండీల ఆదాయం రూ.56,30,544లు

హుండీ లెక్కింపు దృశ్యం.

గుంతకల్లు, డిసెంబర్ 07 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో రాష్ట్ర దేవాదాయశాఖ ఆదేశాల ఉత్తర్వుల మేరకు శ్రీస్వామి వారికి భక్తులు సమర్పించుకున్న కానుకల హుండీల లెక్కింపు బుధవారం ఆలయ కార్యనిర్వహణాధికారి డి.వెంకటేశ్వరరెడ్డి పర్యవేక్షణలో జరిగింది. సదరు హుండీల లెక్కింపు ముగింపుతో సాయంత్రం ఆలయ అధికారులు తెలిపిన వివరాల మేరకు శ్రీ స్వామి వారికి 26-10-2022 నుండి 06-12-2022 వరకు గల వివిద హుండీల ద్వారా రూ.56,30,544ల నగదు, 0.063మిల్లీ గ్రాముల స్వర్ణంతో పాటు 1,562 గ్రాముల రజతం (వెండి)ని 42రోజులకు గాను భక్తాదులు సమర్పించుకున్నారన్నారు. ఈక్రమంలోనే అన్నదానం హుండీల ద్వారా రూ.28,748ల నగదు భక్తుల కానుకల రూపేణా ఆదాయం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సుగుణమ్మ,ఆర్‌టిసి హనుమాన్ సేవాసమితి సభ్యులు, బళ్లారి ప్రాంతంకు చెందిన శ్రీ వీరభద్రస్వామి సేవాసమితి సభ్యులతో పాటు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు హనుమేష్‌నగర్ బ్రాంచి అధికారులు,దేవాలయ అధికారులు, సిబ్బంది, కసాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యసాయి గిరి ప్రదక్షిణ

- పాల్గొన్న దేశవిదేశీ భక్తులు

శ్రీసత్యసాయి గిరి ప్రదక్షిణ దృశ్యం

పుట్టపర్తి, డిసెంబరన 07, ప్రభాతవార్త : సాయినామస్మరణతో సత్యసాయి గిరి ప్రదక్షిణ ఉత్సవం వైభవంగా జరిగింది. బుధవారం పవిత్ర దత్తాత్రేయుని జయంతి వేడుకల సమయాన నిండు పౌర్ణమి వేళ ఆద్యాత్మికకేంద్రం పుట్టపర్తి పురవీధులు భక్తజన సంద్రమై భావ రథోత్సవం కన్నుల పండువగా సాగింది. ప్రతి నెల పౌర్ణమి రోజున నిర్వహజంచి శ్రీ సత్యసాయి గిరి ప్రదక్షిణోత్సవం భక్తుల్ని కనువిందు చేసింది. బాబా దివ్య వైభవాన్ని కీర్తిస్తూ... భక్తిగేయాలు, భజనలు ఆలపిస్తూ రథాన్ని ముందుకు లాగుతూ, పుర వీధుల గుండా గిరి ప్రదక్షిణలు ప్రారంభించారు. దేశవిదేశీ సాయిభక్తులు పాల్గొని విద్యాగిరిసాయి విద్యాసంస్థలు, కలెక్టర్ కార్యాలయం, గోకులం,ఎనుములపల్లి గణేష్ సర్కిల్, ప్రశాంతి పెట్రో స్టేషన్, కమ్మవారిపల్లి చింతతోపు, పెద్దబజార్, శివాలయం వీధి, హనుమాన్ సర్కిల్, గోపురం గేట్ మీదుగా తిరిగి ప్రశాంతి నిలయం వరకు 7 కిలో మీటర్ల మేర ఎద్దుల కొండ గిరులను ప్రదక్షిణ చేసి మహా మంగళహారతితో ఉత్సవాన్ని ముగించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ధర్నా చేస్తున్న ఎస్‌టియు సంఘం నాయకులు

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 07, ప్రభాతవార్త : ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం (ఎస్‌టియు) నాయకులు డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. బుధవారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నాచేసి నిరసనతెలియజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఉద్యోగులకు రావాల్సిన పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలని, డిఎ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు పొదుపు చేసుకున్న పిఎఫ్ అవసరాల నిమిత్తం రుణాలు కూడా మంజూరు చేయడం లేదన్నారు. అర్హత, సెలవుల నగదు, మెడికల్ బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం చేస్తుందన్నారు. బోధనేతర విధుల నుండి పూర్తిగా తప్పించాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలన్నారు. అనంతరం ఇన్‌చార్జ్ డిఆర్‌ఓ భాగ్యరేఖకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్మోహన్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, హరిప్రసాద్ రెడ్డి, ఆసిన్ ఖలీల్, నాగభూషణ, ఇనాయతుల్లా,చక్రపాణి, తిప్పన్న, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో బిసిలకు ఒరిగిందేమీ లేదు

-టిడిపి జిల్లా అధ్యక్షుడు బి.కె.పార్థసారథి

కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళుతున్న తెదేపా నాయకులు దృశ్యం

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 07, ప్రభాతవార్త : వైసిపి మూడున్నర యేళ్ళ పాలనలో బిసిలకు ఒరిగిందేమీ లేదని టిడిపి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి విమర్శించారు. బుధవారం బిసిలకు సంక్షేమ పథకాలు కొనసాగించాలని, బిసి నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమ

03ATP07_03ATP07.qxd 07-12-2022 PM 11:33 Page 1

బాలింతలకు,గర్భవతులకు ప్రభుత్వం అందించే బాలామృత సరుకులు సక్రమంగా అందించండి - రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి

అనంతపురం రూరల్, డిసెంబర్ 07 ప్రభాతవార్త:
అంగన్‌వాడి కేంద్రంకు వచ్చే విద్యార్థులకు రుచికరమైన భోజనంతో పాటు బాలింతలకు,గర్భవతులకు ప్రభుత్వం అందించే బాలామృత సరుకులు సక్రమంగా అందించాలని రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి తెలిపారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీ అజయ్ గోస్‌కాలనీ,మదర్ తెరిసా కాలనీలో గల అంగన్‌వాడి కేంద్రాలను సర్పంచ్ సుగాలిపద్మావతి, ఎంపిటిసి మహబూబ్ బీ,17వ వార్డుసభ్యురాలు సరస్వతిల తోకలసిసం దర్శించి విద్యార్థులకు,బాలింతలకు, గర్భవతులకు అందించే బాలా మృత సరుకులు, పిల్లకు పెట్టే ఆహారంను, తరగతుల గదులను పరిశీలించి ,వారికి విద్య ఏవిధంగా చేబుతున్నారో విద్యార్థులను అడిగిన తెలుసుకుని అనంతరం విద్యార్థులకు వండిన వంటలను పరిశీలించిన భోజనాలు తింటున్న విద్యార్థులను వంటలు ఏ విధంగా ఉన్నాయో అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న మెను ప్రకారం బోజనాలు పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులకు ప్రతి రోజు రుచికరమైన వంటలు వండి వారికి పౌష్టికాహార భోజనాలను అందించాలని అంగన్ వాడి టీచర్‌కు,వంట వారికి తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాంలోని బా లామృత సరుకులను పరిశీలించారు. మదర్ తెరిసా కాలనీలో సిసి రోడ్లు వేయాలని కాలనీ ప్రజలు సర్పంచ్‌ను అడగడంతో తప్పకుండా ఈ విష యంను ఎమ్మెల్యే దృష్టికి తీసుక పోయి సిసిరోడ్లను వేయిస్తామని సర్పంచ్ కాలనీ ప్రజలకు తెలియజేశారు. అంగన్‌వాడి కేంద్రంలో ఏమైన సమస్యలు ఉంటే తమకు తెలియజేస్తే వాటిని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకపోయి పరిష్కరానికి కృషి చేస్తామని సిబ్బందికి తెలియ జేశారు. అనంతరం పిల్లల తల్లులకు బాలామృత సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి వర్క్స్,ఆశావర్క్స్, మహిళాలు పాల్గొన్నారు.

తల్లులకు పాల ప్యాకెట్స్ అందిస్తున్న సర్పంచ్ సుగాలి పద్మావతి

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

అనంతపురం అర్బన్,
డిసెంబర్ 7 ప్రభాతవార్త
తెలుగు దేశం పార్టీజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, అనంతపురం ఇన్‌చార్జ్ ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో 30వ డివిజన్‌లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలోప్రజల దగ్గరకు వెళ్లి ప్రజలు పడుతున్న కష్టనష్టాలను తెలుసుకుని ప్రజలతో మమేకమై మాట్లాడడం జరిగింది. ప్రజలు కూడా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విసుగు చెందాము. ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అంటూ గద్దినెక్కాడు ఇదికూడా ఆకర్ ఛాన్స్‌గానే ఉంటుంది అని ప్రజలు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిలు ఆదినారాయణ, దేవళ్ల మురళీ, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, నగర అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి నారాయణస్వామి యాదవ్, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి స్వప్న, తేజశ్విని, శిబాలా, నాయకులు గుర్రం నాగభూషణం, బంగి నాగ, బి.దబ్బర రాజేష్, గంగవరం బుజ్జి, స్వామి దాస్, రాజారావు, బొమ్మినేని శివ, పూల బాషా, జయం బాషా, అంజి, బెస్తషన్ముక, మనోహర్, జిన్నే మురలీ, టైలర్ సీనా, రమేష్, ముభారక్, శంకర్, వడ్డే మురళీ, కుళ్లాయప్ప, మహిళలు రమాదేవి, సుజాతమ్మ, కంటదేవి, శోభ, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా సత్యదైవావతార.. జన్మదినం

కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త
అనంతపురంరూరల్ కురుగుట గ్రామ సమీపంలో గల సీయోను గ్రౌండ్ ఆర్‌జియం ట్రస్టు ఫౌండర్ స్థానిక సంఘ కాపరి రెవ బి.ప్రభాకర్‌రెడ్డి సత్యదైవావతార.. జన్మదిన కార్యక్ర మంన్ని ఘనంగానిర్వ హజంచారు. సపోజ్‌క్రిస్మస్ వేడుక, 2023 క్యాలెండర్ ఆవిస్‌కరణకు వారి పిలుపు మేరకు ముఖ్య అతిథులుగా అనంతపురం డిస్ట్రిక్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియే షన్‌ప్రెసిడెంట్, సేవారత్న గ్రహీత రెవరెడ్డి వారి నెహెమ్యా నాగరాజు, హాజరై క్రిస్‌మస్ వ్యాఖ్యసందేశం అందించారు. ఈ కార్యక్రమానికి లూక్‌డానియల్, ప్రభాకర్, లారెన్స్, సంపత్, ఇస్సాక్, తదితర పాస్టర్లు హాజరయ్యారు.

పంచాయితీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

కదిరి టౌన్, డిసెంబర్ 7, ప్రభాతవార్త : స్థానిక మండల ప్రజాపరిషత్, సిఎల్ఆర్‌సి కార్యా లయాలలో బుధవారం ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపిటిసిలు, మండలస్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులకు గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికల తయారీ నిమత్తమై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీలకు ప్రధానమైన వనరులు ఏవైతే ఉన్నాయో ప్రణాళికలను సిద్ధంచేసి పొందుపరచాలన్నారు. 2023-24కు సంబంధించిన గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికల నివేదికలను సకాలంలో పూర్తి చేసి సిద్ధం చేస్తే నిధులు మంజూరవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుధామణి, ఈఓఆర్‌డి అంజనప్ప, జడ్పిటిసి రాధాబాయి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి

ప్రతి రోజూ హాస్టల్స్‌ను పర్యవేక్షణ చేయండి ఏబీసీడబ్ల్యూవోలకు డీడీ ఆదేశం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త
మీ పరిధిలోని బీసీ హాస్టల్స్‌ను ప్రతి రోజూ పర్యవేక్షణ చేయాలని బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి ఏబీసీడబ్ల్యూవోలను ఆదేశించారు. బుధవారం నగరంలోని బీసీ వేల్ఫేర్ డీడీ కార్యాలయంలో ఏబీసీడబ్ల్యూవోలతో నెల వారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ....మీ పరిధిలోని బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులు కల్పించి, మెనూ అమ లు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు వంద శాతం బయోమెట్రిక్ అమలు చేయాలన్నారు. వార్డెన్లు, సిబ్బంది ప్రతి రోజూ విధులకు హాజరు అయ్యేలా, వార్డెన్లు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మెడికల్ క్యాంపులు, పేరెంట్ కమిటీ మీటింగ్‌లు నిర్వహిం చాలన్నారు. విద్యార్థులకు సరిపడే చిక్కీలను మాత్రమే తీసుకోవాలని, ఒకవేళ అందులో కాలం చెల్లినా, చెడిపోయినవి వుంటే ఏజెన్సీకి వెనక్కి ఇవ్వాలన్నా రు. హాస్టల్స్‌లో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవా ల న్నారు. వీటితో పాటు తదితర విషయాలపై చర్చించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఏబీసీడబ్ల్యూవో సుభాషిణి, కళ్యాణదుర్గం ఏబీసీడబ్ల్యూవో మస్తాన్, తాడిపత్రి ఏబీసీడబ్ల్యూవో రంగమ్మ పాల్గొన్నారు.

ఏబీసీడబ్ల్యూఓలతో మాట్లాడుతున్న డీడీ ఖుష్బూ కొఠారి

వైఎస్సార్ భీమా రూ. 10వేలు అందజేత

నల్లచెరువు, డిసెంబర్ 7, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గాజేఖాన్ పల్లిలో ఇంటీవల జల్లోల సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందడంఓ వైఎస్సార్ ఆర్థిక సహాయం భీమా క్రింద అమలు కావడంతో ప్రస్తుత తక్షణ సహాయం ఖర్చులకు రూ. 10 వేలు పంఛాయతీ సెక్రటరీ వసుంధర, నూరుద్దీన్, ఆనంద్, గ్రామ సర్పంచ్ పంఛరత్నమ్మల ఆధ్వర్యంలో నామినీ అయిన జల్లోల్ల లక్ష్మమ్మకు అందజేశారు.

పౌలంబడి, సూక్ష్మసాగు పథకాలపై శిక్షణ

మాట్లాడుతున్న వ్యవసాయ సలహామండలి ఛైర్మెన్

కదిరి, డిసెంబర్ 7, ప్రభాతవార్త : స్థానిక వ్యవసాయ పరిశోధా స్థానంలో బుధవారం పొలంబడి, సూక్ష్మసాగు పథకాలపై వ్యవసాయ శాఖ అధికారులకు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ ఎడిఏ సత్యనారాయణ మాట్లాడు తూ పొలంబడిలో మేలైన వ్యవసాయ పద్ధతులను అనుసరించి నాణ్యమైన పంటలను పండిస్తే దిగుబడి లాభదాయకంగా ఉంటుందన్నారు. వేసవిలో లోతు దుక్కులు, చీడపీడలు తట్టుకునే మేలైన వేరుశనగ వంగడాలను సాగుచేసుకోవాలన్నారు. విత్తనశుద్ధి, అంతరపంటల సాగు పంటల మార్పిడి ద్వారా కూడా రైతులు పండించిన పంటలు చీడపీడలను తట్టుకునేందుకు అవకాశం ఉందన్నారు.

వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ అవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న డ్రిప్పు, స్పింకర్ల పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతు భరోసా కేంద్రాల సేవలను కూడా వినియోగించుకోవాలని కోరారు. ఏపిడిఎంపి ప్రాజె క్టు డైరక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2వ దశలో 4348 వేల హెక్టార్లులో సూక్ష్మ సేద్యానికి ప్రతిపాదనలు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, ఏపిడిఎంపి ప్రతినిధులు, రైతు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న ఆర్ఐకు ఘన సన్మానం

తనకల్లు, డిసెంబర్ 7, ప్రభాతవార్త:
బదిలీపై వెళుతున్న తనకల్లు మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జునకు తహసిల్దార్ మదునాయక్, రెవెన్యూ సిబ్బంది ,గ్రామ ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు ఈ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ తనకల్లు మండలంలో రెవెన్యూ అధికారి ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించారని, అతను బదిలీపై వెళ్ళడం చాలా బాధాకరమన్నారు. అంతేకాకుండా ఆర్ఐ మల్లికార్జున కరోనా పరిస్థితిలో ప్రజలకు ఎంతో మేలు చేశాడని ఇటువంటి అధికారిని మండల ప్రజలు ఎప్పుడూ గుర్తుపెట్టుకునే విధంగా ప్రజలతో మమేకమై ఆయన వృత్తిని కొనసాగించారని, ఇటువంటి వ్యక్తి మళ్ళీ ఇదే మండలానికి ఉన్నత స్థాయి అధికారిగా రావాలని కొనియాడారు. అదేవిధంగా విధులు నిర్వహిస్తున్న టువంటి మల్లికార్జునకు డిప్యూటీ తహసిల్దార్ ప్రమోషన్ మీద నల్లమాడ మండలానికి వెళుతుండగా ప్రజలు ఆయనని ఘనంగా సన్మానించారు. ఆర్ఐ మల్లికార్జున మాట్లాడుతూ ఈ మండలం వదిలి బయటికి వెళ్ళాలంటే చాలా బాధాగాఉందని, ఇక్కడ ప్రజలు చాలా మంచి వారని నాకు డిప్యూటీ తహసిల్దార్‌గా ప్రమోషన్ రావడంతో నల్లమాడకు వెళుతున్నారు. తహసిల్దార్ మధునాయక్ మాట్లాడుతూ మండలో రైతుల దగ్గర నుంచి పేరు సంపాదించుకున్న రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఎవరంటే మల్లికార్జున అని గర్వంగా చెప్పుకోవచ్చు అన్నారు. ఇలాంటి గుర్తు కలిగిని ఆర్ఐ బదిలీ కావడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న ఆర్ఐకు సన్మానిస్తున్న తహసిల్దార్

ఆర్ఐకు సన్మానిస్తున్న మండల ప్రజలు

వీధి నాటకం ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న కళాబృందం

నంబులపూలకుంట, డిసెంబర్ 7, ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కళాకారుల ద్వారా నంబు లపూలకుంటలోని స్థానిక బస్టాండ్ కూడలిలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై వీధినాటక వీధి నాటక రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా హెచ్ఐవి, ఎయిడ్స్ గురించి తెలియజేస్తూ హెచ్ఐవి కేవలం 4 రకాలుగా వస్తుంది. సురక్షితం కాని లైంగిక సంబంధాల ద్వారా, కలుషిత సూదులు, సిరంజ్‌ల ద్వారా, కలుషిత రక్త మార్పిడి ద్వారా, హెచ్ఐవి సోకిన తల్లినుండి బిడ్డకు వస్తుందని చెప్పారు. అలాగే హెచ్ఐవి వచ్చినప్పటి నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు హెచ్ఐవి ఉన్న గర్భిణీ స్త్రీల నుండి పుట్టబోవు బిడ్డలకు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

యువతకు హెచ్ఐవి గురించి అవగాహన లేకపోవడం సామాజిక మాధ్యమాలు, చెడు సహవాసాల కారణంగా హెచ్ఐవికి ఎలా గురి అవుతుంటారో వీధి నాటక రూపంలో కళ్ళకు కట్టినట్లు చూపించారు. హెచ్ఐవి సోకిన వ్యక్తి వివక్షకు గురిచేయరాదని, హెచ్ఐవి సోకిన ప్రతి వ్యక్తికి ఏఆర్‌టి సెంటర్‌లలో ఉచి తంగా మందులు ఇస్తారని వాటి ద్వారా వారి యొక్క జీవిత కాలాన్ని పొడిగిం చుకునే వీలుందని, ఈ వీధి నాటక రూపలంలో వెంకటేష్ కళాబృందం వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పికుంట మండల పిహెచ్‌సి నుండి ఎల్‌టి విజయ్ భాస్కర్‌నాయక్, అనంతలక్ష్మీ స్టాఫ్ నర్స్, జనజాగృతి సిబ్బంది ఓఆర్‌డబ్ల్యు నిర్మల, పిఈలు ఉష,శైలజ, ఆసియాలు పాల్గొన్నారు.

ఘనంగా దత్తజయంతి వేడుకలు

శ్రీదత్తాత్రేయస్వామి వారిని అలంకరించిన దృశ్యం

శ్రీదత్తవ్రతం నిర్వహిస్తున్న అర్చకులు మారుతిస్వామి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త
పట్టణంలోని శ్రీషిరిడిసాయి బాబా ఆలయం సమీపంలోని శ్రీదత్తాత్రేయ స్వామి ఆలయంలో బుధవారం దత్తజయంతి వేడుకలను ఘనంగా నిర్వం చారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉద యం ప్రాతఃకాల పూజ, మహ న్యాసపూర్వక ఏకాదశవార రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, శ్రీగణపతి, నవగ్రహ సహిత దత్త హోమాలు, శ్రీదత్తవ్రతము, స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, మధ్యాహ్న హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవస్వామి, అర్చకులు మారుతిస్వామి, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

రెండు మినీట్రక్కు డ్రైవర్ల పోస్టులు ఖాళీ

యల్లనూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త
ఇంటింటికి వెళ్లి రేషన్ బియ్యం పంపిణీ చేసే రెండు మినీట్రక్కులకు సంబంధించి డ్రైవర్ పోస్టులు ఖాళీ ఏర్పడ్డాయని తహశీల్దార్ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఆయా ట్రక్కుల డ్రైవర్లు తమ విధుల నుండి తప్పుకోవడంతో కార్డుదారులు రేషన్‌షాపుకు వెళ్లి రేషన్ తీసు కుంటున్నారన్నారు. ఇందులో ఒక ట్రక్కు పరిధిలో వాసాపురం, బొప్పే పల్లి, కూచువారిపల్లి, చిలమకూరు, అచ్చుతాపురం, కోడుమూర్తి గ్రామాలకు సంబంధించి 1800 కార్డులు వున్నాయని, మరో ట్రక్కు పరిధిలో చింతకాయ మం ద, దంత లపల్లి, కొత్తపల్లి, నీర్జాంపల్లి, లక్షు ంపల్లి గ్రామాలకు సంబంధించి 1700 కార్డు లు వున్నాయన్నారు. కావునా మినీట్రక్కుల డ్రైవర్ పోస్టులకు నోటిఫికే షన్ పడిన వెంటనే ఆసక్తిగల వారు డ్రైవర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకో వాలని తహశీల్దార్ తెలిపారు.

తహశీల్దార్ రమాదేవి

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలే ముఖ్యం

మాట్లాడుతున్న తహశీల్దార్ రమాదేవి

హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

యల్లనూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త
గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలే ముఖ్యమని ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్పంచులకు అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపిడిఓ మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులపై ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీ ఉద్యోగులు, ఉన్నతాధికారులు గ్రామాలకు అవసరమైన ప్రజా మౌళిక వసతులపై సమగ్ర పరిశీలన చేసి నిధుల గురించి ప్రభుత్వం అంది స్తున్న వివిధ రకాల పథకాలు, అవసరమైన పనులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగాదేవి, తహశీల్దార్ రమాదేవి, ఇఓఆర్‌డి విజయశేఖర్ నాయుడు, ఎంఇఓ చంద్రశేఖర్, హౌసింగ్ ఎఇ సుప్రజ, పంచాయతీ కార్యదర్శులు గీత, కృష్ణవే ణి, ఉమాదేవి, సుజాత, మాబు, రెహమాన్, సర్పంచులు రామాంజులరెడ్డి, పెద్దఓబులమ్మ, నారాయణ స్వామి, ఎంపిటిసి తిమూర్తి, వనం రవి, తదితరు లు పాల్గొన్నారు.

జె.సి మదిలో గుజిరీ ఆలోచనలు ఉన్నాయి - కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్,
డిసెంబర్ 7 ప్రభాతవార్త
జె.సి ప్రభాకర్‌రెడ్డి భిక్షాటన ఒక బూటకమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జె.సి చేసింది ఏమిలేదని పేరుకు మాత్రమే సేవ్ తాడిపత్రి కానీ అతను తాడిపత్రిని షేవ్ చేశాడని హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పేరుకు మాత్రం నా సొంత నిధులు అంటూ మొన్న వేసిన బోర్లు కూడా నా సొంత నిధులతో వేశానని ప్రచారం చేసు కుం టున్నారన్నారు. ఇదంతా బూటకమని ప్రజలను మభ్యపెట్టడానికి స్పర్శ వాహనాలకు ప్రభుత్వం నుండి అన్ని సమకూరుతున్నా ఉనికి కోసం ఇలా పచ్చి అబద్దాలు చెప్పడం హాస్యాస్పదంగా వుందన్నారు. అన్ని నిధులు ప్రభు త్వం నుండి వచ్చిన ఇలా మాట్లాడడం మంచిదికాదని జె.సి ఎమ్మెల్యేగా ఓడిపోయిన వెంటనే స్పర్శ బండ్లు వెనక్కు తీసుకోలేదా తిరిగి మున్సిపల్‌చై ర్మన్‌గా గెలవగానే తిరిగి అప్పగించలేదా అని ప్రశ్నించారు. పేరుకు మాత్రమే నాది అని చెప్పుకుంటున్నాడని ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు వచ్చాయో జె.సికి తెలియదా అన్నారు. సిఎం జగనన్న అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎక్కడ ఏమి లోటులేకుండా ప్రజల వద్దకే పరిపాలన తీసుకొస్తున్నారన్నారు. అలాంటి ప్రభుత్వం మున్సిపల్ వాహనాలకు పెట్రోల్ కూడా ఇవ్వలేదంటే ఎవరైనా నమ్ముతారా మీ ఉనికి కోసమే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. తనవద్ద మున్సిపాలిటీకి సంబంధించి ఆధారాలు వున్నాయని మున్సిపల్ సిబ్బందిని తరుచూ బెదిరిస్తూ పోతే వాళ్లు చేయాలనుకునే పని కూడా నీ వల్ల ఆగిపోతున్నాయని జె.సికి వయసు మీదపడి చాదస్తంతో ఇలాంటి వాటికి పాల్పడుతున్నారని హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

మాట్లాడుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ

మాట్లాడుతున్న తహశీల్దార్ మునివేలు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త
పట్టణంలోని షాదిఖానా ఫంక్షన్‌హాల్‌లో ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు బుధవారం పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన తహశీల్దార్ మునివేలు చేతుల మీదుగా ఈ పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం కిట్లలో భాగంగా గుడ్లు, నూనె, ఇడ్లీరవ్వ తదితర వాటిని పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ ట్రస్ట్ పేదలకు ఎంతగానో ఉపయోగపడు తోందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు ఫయాజ్‌బాష మాట్లాడుతూ ప్రజల సహకారం వున్నంత వరకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు మరిన్ని చేపడతామన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారందరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, డాక్టర్లు, స్కూల్ కరస్పాండెంట్ బాబయ్య, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చెత్త వాహనాల మరమ్మతుకు ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని జె.సి భిక్షాటన

తాడిపత్రిఅర్బన్,
డిసెంబర్ 7 ప్రభాతవార్త
తాడిపత్రి మున్సిపా లిటీలో చెత్త తరలించే వాహ నాల మరమ్మతులకు ప్రభు త్వం నిధులు ఇవ్వడం లేదని నిరసిస్తూ మున్సి పల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి బుధవారం పట్టణంలో భిక్షాటన చేపట్టడానికి తన ఇంటి నుండి కార్యకర్తలతో కలిసి బయలు దేరడానికి ప్రయత్నించగా పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. భిక్షాటన కార్యక్రమం చేపట్టడానికి పోలీసులు అనుమతులు ఇవ్వకపోవడంతో ప్రభు త్వంపై దుమ్మెత్తిపోశారు. కనీసం చెత్త తరలించే వాహనాల మరమ్మ తులకు ప్రభుత్వం నిధులు చెల్లించడం లేదం టూ జె.సి ఆరోపించారు.

భిక్షాటన చేస్తున్న జె.సి

యాడికిలో మండల సర్వసభ్య సమావేశం

యాడికి,
డిసెంబర్ 7 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని ఎంఎంఓ సమావేశపు భవనం లో బుధవారం ఎంపిపి బొంబాయి ఉమాదేవి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమా వేశంలో ఆయా పంచాయతీల సర ్పంచులు, ఎంపిటిసి లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అధికారులు తమ శాఖ పరిధి లోని వివిధ కార్యక్రమాలు, వాటి పనితీరు, అవలంభిస్తున్న విధానం, తదితర వాటిని చదివి వినిపించారు. గత సమావేశంలో తీసుకున్న తీర్మాణాలు వాటిని అవలంభించిన విధానం, ప్రస్తుతం మండల సర్వసభ్య సమావేశ అభి వృద్ధి తీర్మాణాలతో సమావేశం ముగిసినట్లు ఎంపిడిఓ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అలెగ్జాండర్, విద్యాధికారి కాశెప్ప, సూపరింటెం డెంట్ నాగేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపిపి చెన్నప్ప, సర్పంచులు సంజీవరాయుడు, దేవేంద్ర, సావిత్రి, ఎంపిటిసిలు వెంకటనాయుడు, నారాయణరెడ్డి, రాగుల పార్వతి, డాక్టర్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి బొంబాయి ఉమాదేవి

సేవల్లో ఆదర్శంగా నిలవాలి..!

యాడికి, ప్రభాతవార్తః
ప్రజలకు అందించే సేవల్లో ఆదర్శంగా నిలిచి మంచి పేరు సాధించాలని డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు మండల వ్యాప్త నాయి బ్రాహ్మణులు బుధవారం శుభాకాంక్షలు అందజేశారు. ఇటీవల గుంత కల్లు నుంచి పదోన్నతిపై యాడికి మండల డిప్యూటీ తహసీల్దార్(రీసర్వే)గా బాధ్యతలు స్వీకరించిన రాజ్‌కుమార్‌ను నాయి బ్రాహ్మణులు ఘనంగా సత్కరించారు. తమ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగి పదోన్నతిపై రావడం పట్ల వారు హర్షంవ్యక్తం చేశారు. కార్యక్రమంలో తూట్రాళ్లపల్లి సర్పంచి సంజీవరాయుడు, మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామేశుడు, సంఘం నాయకులు రామ

04ATP07_04ATP07.qxd 07-12-2022 PM 11:08 Page 1

ఎస్కేయూలో న్యాయ శాస్త్ర విభాగం నిలబడింది

అనంతపురం టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

1967 సంవత్సరంలో ఎస్కేయూనివర్సిటీకి అనుబంధంగా అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాలలో ఎస్కేయూ పిజి సెంటర్‌గా ప్రారంభమైంది. 1969 వరకు ఆర్ట్స్ కళాశాలలో ఉండి 1981 సంవత్సరంలో శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీగా పేరు గాంచి ప్రసిద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌లోనే సరస్వతీ నిలయంగా భాసిల్లిన శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో 13 విభాగాలలో డిపార్ట్‌మెంట్‌లతో ప్రారంభమైన ఎస్కేయూ నేడు 38 డిపార్ట్‌మెంట్‌లతో శాఖోపశాఖలుగా విస్తరించి ఎంతో మంది మేధావులను అందించింది. ఆ డిపార్ట్‌మెంట్స్‌లో న్యాయ శాస్త్ర విభాగం దేశంలోనే పేరుగాంచింది ఎంతో ప్రతిష్టాత్మకంగా నిలిచిన విభాగం ఎస్కేయూలో ఒక ఆభరణంగా సమాజంలో న్యాయ శాస్త్రానికి ఉన్నటువంటి ప్రాముఖ్యానికి యూనివర్సిటీలో న్యాయ శాస్త్ర దశదిశల ప్రాముఖ్యత పేరు యూనివర్సిటీకి తెచ్చి పెట్టింది. అటువంటి న్యాయ శాస్త్ర విభాగాన్ని పూర్తిగా న్యాయ శాస్త్ర విద్య విభాగం లేకుండా చేయాలని తలంపు ఎస్కేయూ యాజమాన్యం ఎందుకో తలంచింది. కానీ జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఈ వార్త చాలా మంది మేధావులను కలచివేసింది. యూనివర్సిటీలో రాజకీయాలు విభేదాలు కాకుండా విద్యార్థులలో కూడా న్యాయ శాస్త్ర విద్యను దీక్షతో కాకుండా ఏదో మొక్కుబడిగా న్యాయ శాస్త్రాన్ని అభ్యసించడానికి వచ్చే వారి శాతం ఎక్కువగా ఉండడం న్యాయ శాస్త్రాన్ని చదివి సమాజంలో అంగబలం అధికార బలం లేని వారికి అండగా నిలబడాలని తత్వం ఉన్న న్యాయశాస్త్రం చదివే కొద్ది మంది విద్యార్థులకు ఎస్కేయూ నిర్ణయం షరాఘాతమైంది. దీంతో జిల్లాలోని అనేక మంది విద్యా వేత్తలు ప్రముఖులు ఎస్కేయూ న్యాయ శాస్త్రాన్ని తొలగించే నిర్ణయం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. దీంతో ఎస్కేయూ పాలక మండలి వైస్ ఛాన్స్‌లర్, రిజిస్ట్రార్ తదితరులు న్యాయ శాస్త్ర విభాగాన్ని ఎస్కేయూలో తీసివేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు తెలిసింది. ఈ నిర్ణయం పట్ల జిల్లాలోని విద్యార్థి లోకం ప్రజ లు మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 1981 సంవత్సరంలో ఆనా టి ముఖ్యమంత్రి అంజయ్యచే ఎస్కే యూలో సుమారు 550 ఎకరాల విస్తీర్ణంలో ఎస్కేయూని వర్సిటీ నిర్మి తమైంది. అప్పట్లో అన్ని డిపార్ట్‌మె ంట్‌లతో పాటు న్యాయ శాస్త్ర విభా గం కూడా ఎస్కేయూలో ప్రారం భమైంది. అప్పుడు ఉత్తర భారతదేశం నుంచి బనారస్ యూనివర్సిటీ నుంచి పేరొందిన న్యాయ శాస్త్ర అధ్యాపకులు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో ఎంతో మంది ప్రముఖ న్యాయవాదులను దేశంలో పేరు ఎన్నికల జడ్జీలను తయారు చేశారు. అపప్పట్లో రిజిస్ట్రార్ కీర్తిశేషులు అంకిరెడ్డి, యూనివర్సి టీలో న్యాయ శాస్త్ర విభాగాన్ని ఒక ప్రత్యేకమైన శ్రద్ధతో తీర్చిది ద్దారు. ఇప్పుడు న్యాయ శాస్త్రంలో బోధజంచడానికి యూనివర్సిటీలో తగిన ప్రొఫెసర్లు లేరనే అంశం ప్రముఖంగా వినబడుతోంది. ఎంతో ఘన చరిత్ర కలిగిన యూనివర్సిటీలో ఈ దుస్థితి దాపురించడం ఎంతో మంది సరస్వతి పుత్రులను బా ధకు గురి చేస్తోంది. ఇప్పటికైనా న్యాయ శాస్త్ర విభాగంలో కొన్ని అంశాలను సమూల ంగా మార్చి అటు విద్యార్థులలో కొర వడిన నిశాశక్తతను దూరం చేసి తగినం తమంది బోధనా సిబ్బందిని, బోధనే తర సిబ్బందిని, న్యాయ శాస్త్ర విభాగంలో చేర్చి సిబ్బందిని కొరత లేకుండా న్యాయ శాస్త్రం అభ్య సించే విద్యార్థులలో న్యాయ శాస్త్రం పట్ల చదవడంపట్ల ప్రాముఖ్యతను పెంపొందించి యూని వర్సిటీ చరిత్రను తిరగరాయల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎస్కేయూనివర్సిటీ

లా అడ్మిషన్లు చర్యలు చేపట్టకపోతే యూనివర్సిటీ ముట్టడిస్తాం

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఇ.కుళ్లాయి స్వామి జి.చిరంజీవి

ఎస్కేయూ, డిసెంబర్ 7 ప్రభాతవార్త

స్థానిక శ్రీకృష్ణదేవరాయ విశ్వవి ద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్య ంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలో భాగంగా అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిర సన కార్యక్రమం చేయడం జరిగిం ది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఇ.కు ళ్లాయిస్వామి, జి.చిరంజీవి మాట్లాడుతూ.. యూనివర్సిటీలో లా అడ్మిషన్ల ప్రవేశాల నిలుపుదలను వెంటనే ఉపసంహరించుకోకపోతే విద్యార్థులను సమీ కరించి ఛలో ఎస్కే యూనివర్సిటీ ముట్టడి స్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, నాయకులు వంశీ, ఆనం ద్, చిన్న, పవన్, శశి, సిద్దు, విశ్వ, మురళీ, నవీన్, వంశీ తదితరులు పాల్గొ న్నారు.

ఒకవైపు రాయలసీమ న్యాయ రాజధాని కోసం పోరాటం చేస్తుంటే.. లా కోర్స రద్దు హేయమైన చర్య

ఎస్కేయూ, డిసెంబర్ 7 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాల యంలో న్యాయ శాస్త్ర విధ్యను ని లిపి వేయడం చాలా దుర్మార్గపు చర్య అని వైఎస్ఆర్ విద్యార్థి విభా గం యూనివర్సిటీ అధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్ విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ.. రాయల సీమ న్యాయ రాజధాని కావాలని ఒకవైపు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృఢ సంకల్పంతో అనేక సభలు, పోరాటాలు చేస్తూ ఉంటే వాటికి పూర్తి వ్యతిరేకంగా అదే రాయలసీమ తలమానికమైన శ్రీకృ ష్ణదేవరాయ విశ్వ విద్యాలయంలో న్యాయ శాస్త్ర విభాగం రద్దు చేయడం అనేది చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రమేష్, మోతిలాల్ పాల్గొన్నారు.

ఎస్కేయూ న్యాయ శాస్త్ర విభాగాన్ని పరిరక్షించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బిక్షాటన

ఎస్కేయూ,
డిసెంబర్ 7 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని న్యాయ శాస్త్ర విభాగంలో మూడు సంవత్సరాల ఎల్ఎల్‌బి కోర్సును విశ్వవిద్యాల యానికి ఆర్థిక భారంతో, ఉద్యో గులకు జీతాలు లేక రద్దు చేస్తున్నామని వర్సిటీ అధికారులు తెలపడాన్ని వ్య తిరేకిస్తూ అనంతపురంలో ఏఐ ఎస్ఏ ఆధ్వర్యంలో బిక్షాటన చేసి న్యాయ శాస్త్ర విభాగాన్ని పరిరక్షిం చుకుం టామని వర్సిటీ అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు అబ్దుల్ ఆలం మాట్లాడుతూ.. గత కొన్ని రోజుల కిందట వర్సిటీ రిజిస్ట్రార్ ఉన్నత విద్యా మండలి సెక్రెటరీకి ఉత్తరం రాస్తూ ఎస్కేయూలో లా విభాగ మునకు మూడు సంవత్సరాలు ఎల్ఎల్‌బి కోర్సుకు సంబంధించి ప్రవేశాలను ఇవ్వద్దంటూ రాయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కార్యదర్శి రాజునాయక్, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రతిభా భారతి, నాయకులు పవన్, హరీష్, సతీష్‌కుమార్, హేమంత్,ముని తదితరులు పాల్గొన్నారు.

బిక్షాటన చేస్తున్న దృశ్యం

ఎస్కేయూ ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యంలో సైనిక సంక్షేమ నిధికి విరాళాల సేకరణ

ఎస్కేయూ,
డిసెంబర్ 7 ప్రభాతవార్త

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్-4, జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే సందర్భంగా ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలు, కాశాలల్లో ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి ఆధ్ వ్యర్యంలోసైనిక సంక్షేమ నిధికి విరాళాల ను సేకరించడం జరుగుతుంది. ఈ కార్యక్రామనికి ఉపకులపతి రామకృష్ణరెడ్డి, ఎన్ఎస్ఎస్ సమ్వయ కర్త ఆచార్య డి.మురళీధర్‌రావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.బాల సుబ్రహ్మణ్యం, బిఇడి కళాశాల ప్రిన్సి పాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సదాశివరెడ్డి, ఎన్ఎస్ఎస్ప్రోగ్రాం ఆఫీ సర్లు డా.చాగంటి రామిరెడ్డి, డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

నిధిని సేకరిస్తున్న ఎస్కేయూ ఎన్ఎస్ఎస్ యూనిట్-4 సభ్యులు

ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

స్థానిక అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో బుధవారం కేర్ ఇండియా ఆర్గనైజేషన్ ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ, ఎస్ఎస్‌బిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఎన్‌సిసి వారి ఆధ్వర్యంలో 600 మంది విద్యార్థినీ విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్‌రాజు, సెక్రెటరీ డాక్టర్ కె.నిర్మలమ్మ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్, యూనిట్ టు ఆఫీసర్ వి.రమాదేవి, ఎన్‌సిసి ఆఫీసర్ జైను బేగం కేర్ ఇండియా ఆర్గనైజేషన్ సభ్యులు విశ్వనాథ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

స్కేటింగ్ పోటీలలో అండర్ II, అండర్ I4 సెలెక్షన్స్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

స్కూల్‌గేమ్‌లో భాగంగా అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్‌లో జరిగిన స్కేటింగ్ పోటీలలో అండర్ 11, అండర్ 14 సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంకు స్కూల్ గేమ్స్ సెక్రెటరీ రవి, ఇన్‌చార్జ్ నాగరాజు, సమీరా పాల్గొన్నారు. అండర్-11 హరీష్, హనీష్, కుషార్, కార్తిక్, అమర్‌శేఖర్, రోషన్, సుదర్శన్, గర్ల్స్ విష్ణుశ్రీజ, అరణ్య, వైష్ణవి, హరిప్రియ అండర్-14 బాయ్స్ చరణ్, అభిరామ్, హాకీష్, జశ్వంత్, భాను, అఖిల్, కార్తిక్, గర్ల్స్ భాను శ్రీ సాన్విక శ్రీ చిత్ర తదితరులు ఎంపికయ్యారు.

రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మహిళలపై జరుగుతున్న నేరాలు, శిక్షలుపై అవగాహన సదస్సు

- జిల్లా ప్రాజెక్టు అధికారి శ్రీదేవి

శింగనమల, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, శిక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రాజెక్టు అధికారి శ్రీదేవి పాల్గొన్నారు. మొదటగా డా. బిఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని గ్రామీణ ప్రాంతాల్లో బ్యాల వివాహాలు ఎక్కువగా జరుగుతుంటాయని వాటి వల్ల మాతృమ రణాలు, శిశు మరణాలు అధికం అవుతాయని, కాబట్టి ప్రజల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ చైతన్యం తీసుకొచ్చి బాల్య వివాహాలు అరికట్టాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డా కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. అలాగే చైల్డ్‌లైన్ నెంబర్ 1098కు సమాచారం అందించాలన్నారు. అనంతరం ఎంపిడిఓ నిర్మలాకుమారి మాట్లాడు తూ. మండల వ్యాప్తంగా బాలికల్లో చైతన్యం తీసుకొచ్చి కళాశాలలో ఈవ్‌టీజింగ్ అటు వంటి వాటికి పాల్పడితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని బాల్య వివాహాలపై పాఠశాలల్లో కూడా అవగాహన కల్పించాలని ఇటువంటి వాటిపై చైతన్యం తెచ్చేందుకు ప్రభుత్వం కూడా అనే క కార్యక్రమాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సీడిపిఓ ఉమా శంకరమ్మ, ఉషా, నర్మద, డిసిఓ నాగేంద్ర, సూప ర్‌వైజర్లు, హేమల త, అన్నపూర్ణ, వాణి, ధనలక్ష్మి, నాగమణి, ఓబులేసు, మండల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి ర్యాలీలో పాల్గొన్న శ్రీదేవి

చంద్రబాబు వస్తేనే బిసిల జీవితాల్లో వెలుగులు

- తెలుగు యువత రాష్ట్ర అధికారప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, డిసెంబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి చంద్రబాబు వస్తేనే బిసిల జీవితాల్లో వెలుగులు వస్తాయని తెలుగు యువతరాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఇదేంఖర్మమన బిసిలకు అనే కార్యక్రమాలతో గ్రామంలోని బిసి కాలనీలలో టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసిల సభకు జగన్ సరైన పేరుకూడా పెట్టలేక పోయారని, మూడున్నరేళ్లలో ఒక్క బిసికైనా జగన్ న్యాయం చేశారా.. అని ప్రశ్నించారు. 34 శాతం బిసి రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి 16800 స్థానిక సంస్థల పదవుల్ని బిసిలకు లేకుండా చేసినందుకు జగన్ బిసి సభ పెడుతున్నారా అని విమర్శించారు. ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసినా బలహీన వర్గాలు తనకు సహకరించలేదని జగన్‌లో అక్కసు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, బాలరాజు, బాలన్న, ఎం.ఆది నారాయణ, తెలుగు యువత అధికార ప్రతినిధి బ్యాళ్ల సుదర్శన్, కోటిరెడ్డి, చిన్నపెద్దన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు జింకల వెంకట రమణ, మసూద్‌వలి, మహ్మద్‌గౌస్, దేరం గుల శంకరయ్య, అనంత చౌదరి, సావిత్రమ్మ, బెస్త అమర, నారాయ ణస్వామి, ప్రసాద్‌నాయక్, అంజినాయక్, జంగం శెట్టి నవీన్, దండు ప్రకాష్, రాజశేఖర్ నాయక్, రంగస్వామి, జడేజా, దైవయత్నం, రత్నమయ్య, గోవిందు, ఆర్టిసి దైవయత్నం, ఆపార్ట కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్లు విడుద లచేస్తున్న టీడీపీ నేతలు

వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడండి

- ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పవన్‌కుమార్‌గౌడ్

పామిడి, డిసెంబర్ 07 ప్రభాతవార్త

ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలి పథకాల పేరుతో ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్థం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్న వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని టిడిపి బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్‌కుమార్‌గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మండల పరిదిలోని ఎద్దులపల్లి గ్రామంలో బుధవారం జరిగిన ఇదేం ఖర్మమన రాష్ట్రానికి కార్యక్రమానికి హాజరైన పవన్‌కుమార్‌గౌడ్ ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ చంద్ర బాబు నాయుడును ఆదరించాలని అభ్యర్థించారు. ఒక్క చాన్స్ అంటూ ప్రజల ఓట్లను కొల్లగొట్టి అధికారాన్ని చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి నియంత పాలనను కొనసాగిస్తున్నారని ద్వజమెత్తారు. వైసీపీ మూడేళ్ళ పాలనలో అభివృద్ధి శూన్యంగా మారిందన్నారు. దనార్జనే ద్యేయంగా ప్రకృతి సంపదలను కొల్లగొడుతున్న పాలకులు ఇసుక దోపిడీ చేస్తుండటం కారణంగా ఇసుకకు డిమాండ్ పెరగటం సిమెంట్ ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో భవన నిర్మాణ కార్మికుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయన్నారు. చంద్రబాబు నాయుడును ఆదరించి ఆయనను మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని పవన్‌కుమార్‌గౌడ్ కోరారు. ఈకార్యక్రమంలో వంకరాజుకాల్వ ఎంపీటీసీ సభ్యురాలు సువర్ణ, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, జిల్లా అద్యక్షులు ఎం.హెచ్. లక్ష్మినారాయణరెడ్డి, గుంతకల్లు మార్కెట్ యార్డ్ మాజీచైర్మెన్ వెంకటేష్, జిల్లా కార్యదర్శి రాజేష్‌నాయక్, రూరల్ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వడ్డేశివ, మైనార్టీ కన్వీనర్ కొట్టం మాలిక్, జిల్లా కార్యదర్శి రఫీ, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు రమేష్‌నా యక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జయకుమార్, గుత్తి ఆత్మా కమిటీ మాజీ చైర్మెన్ రామగిరి ఆనంద్, కండ్లపల్లి మాజీ సర్పంచు శ్రీనివాసులు, సీనియర్ నాయకులు పాళ్యం నారాయణస్వామి, వెంకట్రామిరెడ్డి, తిమ్మప్ప, రామగిరి ఎర్రిస్వామి, కరూరు శివశంకర్, సుబ్బారెడ్డి, బాబావలి, రామలిం గారెడ్డి, వెం కటేష్, అల్లెపురం నాగరాజు తదిరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడుతున్న పవన్‌కుమార్‌గౌడ్

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం

- వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి

పామిడి, డిసెంబర్ 07 ప్రభాతవార్త

వైసీపీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించుకుందామని ఆపార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కుపై అవగాహణ కల్పిస్తున్న లావనూరు మధుసూదన్‌రెడ్డి పెద్ద ఎత్తున పట్టభద్రుల పేర్లను నమోదు చేయిస్తున్నారు. ఈమేరకు బుధవారం లావనూరు మధుసూదన్‌రెడ్డి 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ గాందీజీ కలలుగన్న గ్రామస్వ రాజ్యాన్ని స్థాపించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి ష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను రూపొందించి నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఈక్రమంలో వాలంటరీ వ్యవస్థ ద్వార ప్రభుత్వ సేవలన్నీ ప్రజల వద్దకే చేరుస్తుం డటంతో వారంతా సుభిక్షంగా ఉన్నా రన్నారు. ఈనెల 9వ తేది వరకూ పేర్ల నమోదుకు అవకాశముందని అందువల్ల పట్టభద్రులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజా సంక్షే మంతో పాటు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతూ నిరుద్యోగ సమస్య తీరా లంటే విద్యావంతులంతా రాష్ట్రంలో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను, రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలన్నారు.

లావనూరు మధుసూదన్‌రెడ్డి

వైభవంగా నీలకంఠేశ్వరుడి రథోత్సం

డి.హిరేహాళ్ డిసెంబరు 7 ప్రభాతవార్త

కర్నాటక సరిహద్దున డి.హిరేహాళ్ మండల కేంద్రంలో వెలసిన ప్రసిద్ధి చెందిన శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఉత్సవాలు బుధవారం అంగ రంగ వైభవంగా జరిగాయి. ఆనవాయతీగా సాంప్రాదాయ బద్ధంగా ప్రతి ఏటా డిసెంబరులో స్వామివారి ఉత్సవాలను ఆలయ కమిటి కమిటి సభ్యులు ఘనంగా నిర్వహిస్తారు. అర్చకులు వేకువజామునే శ్రీ నీలకంఠేశ్వర స్వా మి వారి విగ్రహాన్ని గంగాభిషేకంతో శుభ్రపరచి స్వామివారిని విగ్రశాన్ని ప్రత్యేకంగా అలంకరించి పుష్పాభిషేకం, కుంకుమార్చన, మహామంత్రాభిషేకం, ఆకుపూజ, మహామంగళారుతి లాంటి ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి కాకుండ కర్నాట ప్రాంతంలోని బెంగ ళూరు, చిత్రదుర్గ, గంగావతి, బళ్ళారి, హోస్పేట, హుబ్బళ్ళి, గదగ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి కానుకులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీనీలకంఠేశ్వరస్వామి వారి రథోత్సవం భక్తుల కోలాహాలం మధ్య గ్రామ పురవీ ధుల్లో సాగింది. రాయదుర్గం ఎమ్మెల్యే సతీమణి, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా అధ్య క్షులు కాపు భారతి ఈ ఉత్సవాలో ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆమె వెంట రాయదుర్గం మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ తొండ వెంకటేశ లు, వైకాపా సీనియర్ నాయకులు సింగాడి జగదీష్, నల్లబండ్ల వండ్రప్ప, సుజి మహేష్, ఖాశీంపీర, శివారెడ్డి, తిమ్మారెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేయిస్తున్న ఎమ్మెల్యే సతీమణి కాపు భారతి

భక్తుల కోలాహాలం మధ్య తరలుతున్న స్వామివారి రథోత్సవం

బిసిల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు

- ఒకేసారి 80 మంది ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపింది టిడిపినే - స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చింది చంద్రబాబే - దానిని తుంగలో తొక్కిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుంది - అధికారం లేని పదవులు, కార్పోరేషన్లు ఎందుకు - ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి పరిటాలసునీత

రామగిరి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ఒకప్పుడు అగ్రవర్ణాలకే అధికారం అన్న విధానంలో ఉన్న రాజకీయాల్ని.. బిసిలు లేకుండా పదవులు లేవన్న విధంగా మార్పు తెచ్చింది తెలుగు దేశం పార్టీనేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. వైసీపీ నాయకులు చేపట్టిన జయహో బిసి సభ మీద ఆమె తీవ్రంగా స్పందించారు. అసలు వైసీపీకి బిసిల పేరెత్తే నైతిక హక్కు లేదన్నారు. గతంలో చంద్రబాబు స్థానిక సంస్థల 34 శాతం రిజర్వేషన్లు తెస్తే జగన్ వచ్చాక 20 శాతానికి తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు గతంలో బిసిలకు ఎమ్మెల్యేసీటు అంటే ఆశ్చర్యంగా చూసేవారని, అలాంటి సమయంలో ఏకంగా 80 మంది బిసిలను ఒకేసారి అసెంబ్లీకి పంపిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుం దన్నారు. బిసిలకు తెలుగు దేశం పార్టీకి విడదీయరాని బంధం ఉందన్నారు. గతంలో బిసి కార్పోరేషన్లు తీసుకొచ్చి 12 వందల కోట్లు బడ్జెట్ కేటాయిస్తే.. ఇప్పుడు కేవలం కార్పోరేషన్లకు చైర్మన్లు, డైరెక్టర్లు మాత్రమే ఉన్నార న్నారు. అక్కడ నిధులు కాదు కదా.. కనీసం చైర్మన్లుకూర్చు నేందుకు కుర్చీలు కూడా లేవన్నారు. కనీసం జగన్‌రెడ్డి, సజ్జల కు తెలియకుండా ఒక్క చిన్న నిర్ణయం తీసుకోగలరా అని నిలదీశారు. అధికారం లేని పదవు లు ఎందుకని, అవి అలంకార ప్రాయంగా మాత్రమే ఉన్నాయన్నారు. ఇప్పుడు ఎన్నికలొస్తున్నాయని బిసిల ను ప్రసన్నం చేసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాలసునీత

అధికారం లేకుంటేనే రైతులు గుర్తుకు వస్తారా - టీడీపీ నేతలపై వైసీపీ నేతల మండిపాటు

అనంతపురం సిటీ, డిసెంబర్ 7 ప్రభాతవార్త

టీడీపీనేతలు అధికారంలో లేనప్పుడే రైతులు, రైతు సమస్యలు గుర్తుకు వస్తాయని సీనియర్ వైసీపీ నేతలు విమర్శించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గౌస్‌బేగ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పెన్నోబి లేను బుధ వారం విలేకర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. రాయలసీమలో రైతాంగ సమ